విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శుక్రవారం 10, అక్టోబర్ -2025 8 పేజీలు

నేడు నెల్లూరు జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :సీఎం చంద్రబాబు శుక్రవారం నెల్లూరు జిల్లాలో పర్యటించను న్నారు. శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు అమరావతి సచి వాలయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లనున్న సీఎం నెల్లూరు చేరుకోనున్నారు. నెల్లూరు అర్బన్ లోని మైపాడు గేట్ వద్ద చిరు వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను ముఖ్యమంత్రి ప్రారం భించనున్నారు. 30 కంటైనర్లతో సిద్ధం చేసిన 120 షాప్ లను సీఎం పరిశీలించనున్నారు. అనం తరం వెంకటాచలం మండలం, ఈదగాలి గ్రామానికి చేరుకుని అక్కడ నంద గోకులం లైఫ్ స్కూల్ ను సందర్శించి అక్కడి విద్యార్థు లతో ముఖ్యమంత్రి మాట్లాడను న్నారు. అక్కడికి సమీపంలోనే గోశాలకు హాజరై నంది పవర్ ట్రెడ్ మిల్ మిషన్, నంద గోకులం సేవ్ ద బుల్ ప్రాజెక్టులు, ఈదగాలిలో నూతనంగా నిర్మించిన విశ్వ సముద్ర బయో ఎనర్జీ ఏథనాల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభి స్తారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు సీఎం విజయ వాడ చేరుకోనున్నారు.

ఇండస్ట్రియల్ హబ్‌గా కరేడు..కలెక్టర్ హిమాన్షు శుక్లా

పోర్టు ఆధారిత పరిశ్రమలతో ఉపాధి, ఉద్యోగావకాశాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతోకరేడు గ్రామరూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయని, ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒకప్రకటనలో తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవ‌సరమైన భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మొత్తం 4800 ఎకరాల భూసేకరణ అవసరం కాగా ఇప్పటివరకు 515 ఎకరాలకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. భూసేకరణకు ప్రభుత్వానికి సహకరిస్తూ మన ప్రాంతాల అభివృద్ధికి ముందుకొస్తున్న రైతులకు కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా వేలాది ఉపాధి, ఉద్యోగాలు స్థానిక యువతకు లభించనున్నాయి. పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు వ్యాపారాలు, రవాణా, సేవా రంగాల్లో ఏర్పడతాయి. ఇది కేవలం కరేడుకు మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించ నుంది. భూములు కోల్పోయిన వారికి భరోసా:పరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు

2 లో

ప్రారంభానికి ముస్తాబైన నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ బజార్

నేడు సీఎం చంద్రబాబు ప్రారంభోత్సవం

రూ. 8.4 కోట్లతో 200 షాపులు

తొలి విడతలో 30 కంటైనర్లలో 120 షాపులు

సీసీ కెమెరాలు, వైఫై, మైక్ అనౌన్స్‌మెంట్

అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :చిరువ్యాపారులకు ఆర్థిక పరిపుష్టి, మహిళల స్వయం ఉపాధే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రత్యేక చొరవతో నెల్లూరులోని మైపాడు గేట్ సెంటర్‌లో నిర్మించిన స్మార్ట్ స్ట్రీట్ బజారు ప్రారంభానికి ముస్తాబైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నెల్లూరు పర్యటన సందర్భంగా శుక్రవారం స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రారంభోత్సవానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. స్ట్రీట్ బజారులో 120 కంటైనర్ షాప్ లను ఏర్పాటుచేశారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు ఈ కంటైనర్ దుకాణాలను కేటాయించారు. స్మార్ట్ స్ట్రీట్‌లో 8.4 కోట్లతో 200 షాపులను ప్రభుత్వం మంజూరు చేయగా, తొలివిడతలో 30 కంటైనర్లలో 120 షాపులను అధికారులు సిద్ధం చేశారు. మొత్తం ఐదు మున్సిపాలిటీల్లో ప్రయోగాత్మకంగా స్మార్ట్ స్ట్రీట్ ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టగా, అందులో తొలుతగా నెల్లూరు సిటీలో సీఎం చంద్రబాబునాయుడు గారి చేతుల మీదుగా స్మార్ట్ స్ట్రీట్ బజార్లో 120 షాపులు ప్రారంభమవుతున్నాయి. ఒక్కో షాపుకి నాలుగు లక్షలు ఖర్చు అవుతుండగా... అందులో రెండులక్షల వ్యయాన్ని కార్పొరేషన్, మెప్మాలు భరిస్తున్నాయి. మిగిలిన రెండు లక్షల్లో కంటైనర్‌కి లక్షన్నర రూపాయలు, పెట్టుబడి సాయం కింద మరో 50వేల రూపాయలు కేవలం రూపాయి వడ్డీకే లోన్ ఇప్పించి ప్రోత్సహిస్తున్నారు. ఆ రెండు లక్షల్లో కూడా పి-4 పథకంలో భాగంగా 120మంది లబ్ధిదారుల్లో ప్రతి ఒక్కరికీ లక్ష రూపాయలు మంత్రి నారాయణ సొంత నిధుల నుండి మొత్తం కోటీ 20 లక్షల రూపాయలు ఆర్థిక సాయం కింద అందిస్తున్నారు. స్మార్ట్ స్ట్రీట్ లో పోల్స్ కి సీసీ కెమెరాలు, వైఫై సౌకర్యం కల్పించారు. ఏదైనా అనౌన్స్‌మెంట్ చేయాలంటే

2 లో

చీఫ్ జస్టిస్ గవాయిపై మతోన్మాద దాడి..న్యాయవ్యవస్థపైనే దాడి-సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారత అత్యున్నతన్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచీఫ్ జస్టిస్ గవాయి పై మతోన్మాద వైఖరితో దాడికి యత్నించడం భారత రాజ్యాంగ స్ఫూర్తి పై, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే వ్యవస్థపై దాడి చేయడమేనని సీపీఐ నేతలు అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి నిరసిస్తూ సిపిఐ నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని వీఆర్సి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య, సీనియర్ నాయకులు వి.రామరాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లీలా మోహన్, నెల్లూరు నగర మహిళా సంఘం అధ్యక్షురాలు వనజలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన కొన్ని సంవత్సరాలుగా భారత దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మూకలు సృష్టిస్తున్న మారణ హోమం పరాకాష్ట స్థాయికి చేరుకున్నదని ఈ ఘటన తెలియ పరుస్తున్నదని అన్నారు. సనాతన ధర్మం పరిరక్షణ పేరుతో దేశంలో అనేక మారణ హోమాలు సృష్టిస్తున్నారని రాజకీయ లబ్ధిని పొందేందుకు మతాన్ని సున్నితమైన అంశాల్ని రెచ్చగొడుతూ ప్రజలలో చీలిక విభజనలు తెచ్చేందుకు

2 లో



సోమశిలకు పెరిగిన వరద

నెల్లూరు : సోమశిలకు వరద పెరుగుతోంది. ఉమ్మడి కడప, కర్నూలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో ఈ పరిస్థితి నెలకొంది. జలాశయంలో ప్రస్తుతం 73.41 టీఎంసీల నిల్వ ఉండగా.. 20,905 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దాంతో రెండు క్రస్ట్ గేట్ల ద్వారా 22,650 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మరోవైపు కడప జిల్లా ఆదినిమ్మాయపల్లి వద్ద పెన్నానదిలో 11,800 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఈ ప్రవాహం పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా నియంత్రణపై దృష్టిపెట్టారు.

కోటి సంతకాల సేకరణకు సిద్ధం కండి

వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాడికి గోవర్ధన్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో గెలు పొందినందుకై అమలకు వీలుకాని హామీలను ఇచ్చి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసిందని, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాడికి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి గురువారం మం డల కేంద్రంలోని వైసీపీ పార్టీ కార్యా లయంలో పంచాయతీల వారీగా నాయ కులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పేరు తో హామీలను ఇవ్వడం జరిగింద న్నారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిన్నర అయినా కొన్నింటిని అరకొర ఇచ్చి నిరుద్యోగులకు నిరు ద్యోగ భృతి, శ్రీ శక్తి పథకం కింద ప్రతి 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున ఏడాదికి 18,000 ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చిన పై రెండు హామీలను నేటికీ నెరవేర్చకపోవడం విచారకర్మ న్నారు. అలాగే 17 మెడికల్ కాలేజీ లను జగన్

2 లో

ఇండస్ట్రియల్ హబ్‌గా కరేడు..కలెక్టర్ హిమాన్షు శుక్లా

(మొదటి పేజీ తరువాయి)
ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది.సంతృప్తికరమైన నష్టపరి హారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు తగిన భద్రతతో పాటు భరోసా కల్పిస్తోంది. గతంలో 397 ఎకరాలకు అవార్డు పాస్ చేయగా, తాజాగా మరో 118 ఎకరాల భూములకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు చెప్పారు. మొత్తం 515 ఎకరాలకు అవార్డు ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. మన గ్రామాల సమగ్రఅభివృద్ధి ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త నాంది పలుకనుంది. రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌళిక వసతులు మరింత మెరుగుపడతాయి. దీనితోపాటు చిన్న చిన్న వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లభించడం ద్వారా వారు పరిశ్రమల్లో ఎక్కువగా ఉద్యోగాలు పొందుటకు అవకాశాలు కలవు. కరేడు గ్రామంలో ప్రారంభమైన ఈ భూసేకరణ భవిష్యత్తు తరాల కోసం ఒక అభివృద్ధి పథం. పరిశ్రమల రాకతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జీవనోపాదికి స్థిరపడతాయి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు, ఉపాధి అవకా శాలను కల్పించడం ద్వారాప్రభుత్వం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తోం దని కలెక్టర్ అన్నారు.

నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ బజార్

(మొదటి పేజీ తరువాయి)
దీనికే స్పీకర్స్ అమర్చారు.వ్యాపారంలో మెలకువలు నేర్పేందుకు మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ కూడా ఇస్తున్నారు. మహిళల ఆర్థికస్వావలంబనకు భరోసానిస్తూ ప్రభుత్వం స్మార్ట్ స్ట్రీట్ బజారును ఏర్పాటుచేయడం పట్ల మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

న్యాయవ్యవస్థపైనే దాడి-సిపిఐ

(మొదటి పేజీ తరువాయి)
నిరంతరం గందరగోడాలు దాడులు అన్నారు సృష్టిస్తున్నారని అన్నారు. విభిన్న మతాలు విభిన్న సంస్కృతులు సంప్రదాయాల కలయికతో భిన్నత్వంలో ఏకత్వం సాధించి ప్రపంచంలో అనేకదేశాలకుభారతదేశంస్ఫూర్తిగా నిలిచిందని వారు అన్నారు. నేడు భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ మూకలు పేట్రేగిపోతున్నా యన్నారు. భారత ప్రజలు ప్రజాస్వామిక వాదులు లౌకికవాదులు ముక్తకంఠంతో చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండించాలని కోరారు మతోన్మాదులు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలఐక్యంగా తిప్పికొట్టాలనిపిలుపునిచ్చారు. ఈ దాడి మీద కనీసం కేంద్రంలోని కూటమి నాయకులు ముఖ్యంగా ప్రధానమంత్రి గాని హోమ్ మినిస్టర్ గాని న్యాయశాఖ మంత్రిగాని మాట్లాడకపోవడం చాలా దారుణమని దీనిని చూస్తుంటే ఈ దాడి వెనుక పాలకుల హస్తం కూడా ఉన్నట్లు అర్థమవుతుందని ఏది ఏమైనా ఈరోజు ఆ దాడి చేసిన న్యాయవాదిని న్యాయవాదిని భవిష్యత్తులో తిరిగి న్యాయ స్థానాల్లోకి అడుగుపెట్టనీకుండా చర్యలు చేపట్టాలని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు మస్తాన్ షరీఫ్, మున్నా, మహిళా సంఘం నెల్లూరు నగర కార్యదర్శి సోఫియా, సిపిఐ నెల్లూరు రూరల్ మండల సహాయ కార్యదర్శి ఆదినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామేశ్వంరావు, సిపిఐ నెల్లూరు నగర నాయకులు వాటం భేటీనాగేంద్ర, హరియ్య శ్రీనివాసులు, అరిగిల రమేష్, ఖాదర్ భాషా, రేవంత్, మహిళా సంఘం నాయకు రాళ్లు సుహేనా, హసీనా, జ్యోతి, తస్మిన్, కేసర్, నిష్కత్ లతోపాటు పలువురు యువజన విద్యార్థి మహిళ సంఘాల కార్యకర్తలు పాల్గొని తమనిరసననుతెలియజేశారు.

ప్రజా రవాణాలో ఆర్టీసీ తర్వాత ఆటోలే కీలకం : వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్టంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొనేందుకు బుచ్చిరెడ్డి పాళెం పట్టణం టోల్ ప్లాజా వద్దకు చేరుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ఆటో డ్రైవర్లు, తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రసన్న అనే మహిళా ఆటో డ్రైవర్ ఆటోలో కూర్చొని ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. అటు టోల్ ప్లాజా నుంచి ఇటు నారాయణాద్రి లే అవుట్ వరకు బుచ్చి పట్టణం మీదుగా దాదాపు 500 లకు పైగా ఆటోలతో ఆటో సోదరులు నిర్వహించిన భారీ ర్యాలీలో సంక్షేమ సారథి చంద్రబాబు జిందాబాద్, వేమిరెడ్డి దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రవాణా రంగంలో లో ఆర్టీసీ కి ఎంత ప్రాధాన్యత వుందో ఆటో వ్యవస్థ కూడా అంతే ముఖ్యమైందన్నారు. రవాణా కోసం ప్రజలు ఆర్ టీ సి బస్సుల తర్వాత ఎక్కువగా ఎక్కేది ఆటోలేనన్నారు. రాష్టం ఆర్థిక ఇబ్బందులలో వున్నా ఆటో సోదరులను ఆదుకోవాలన్న ఏకైక లక్ష్యంతో "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని అమలు చేసి సిఎం చంద్రబాబు నాయుడు కార్మికుల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 10 వేలు యిస్తే కూటమి ప్రభుత్వం ప్రతి ఆటో డ్రైవర్లకు దసరాకానుకగాఆటోసోదరుల అకౌంట్లలో 15 వేలు జమ చేసి ఆదుకున్నారనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది ఆటో సోదరుల ఖాతాల్లో 435 కోట్లు అందజేస్తే ఒక్క నెల్లూరు జిల్లాలోనే 17వేల 409 వేల మందికి 26.11 కోట్లు జమ చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో డ్రైవర్లకు ఆర్థిక చేయూత ఇవ్వాలనే సంకల్పంతో కోవూరు నియోజకవర్గంలో 2 వేల,795 మంది ఆటో సోద రులకు 4 కోట్ల 19 లక్షల 25 వేల ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమెఆటో సోదరుల పక్షాన ధన్యవాదాలు తెలియచేసారు.15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథ కాలను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నామని పెన్షన్ల పెంపు, దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలెండర్లు, అన్నదాత సుఖీభవ, మత్స్యకారసేవలో తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం పేదలనుఆదుకుంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటేనే భయపడేపడేపరిస్థితి వుండేదన్నారు. గతంలో 20 వేలున్న గ్రీన్ ట్యాక్స్ ను కూటమి ప్రభుత్వం 3 వేలకు తగ్గించిందన్నారు. ఆటో డ్రైవర్ల కోసం గత ప్రభుత్వం 260 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే సీఎం చంద్రబాబు 435 కోట్లు అందించారన్నారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అధికారం చేపట్టగానే తొలి సంతకం ద్వారా మెగా డిఎస్సికి శ్రీకారం చుట్టి రాష్ట వ్యాప్తంగా 15,941 మంది ఉపాధ్యాయులనియామకాలు చేపట్టిందన్నారు. కోవూరు నియో జకవర్గంలో 67 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందార న్నారు. ఆర్థికంగా సవాళ్లున్నా.. ఊహిం చని స్థాయిలో సంక్షే మం, అభివృద్ధి అందిస్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తూ రాష్టాన్ని అన్ని రంగాల్లో టాప్‌లో నిలిపేలా కష్టపడుతున్న సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కు అండగా నిలిచి స్వర్ణాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి, వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, బుచ్చి వైస్ చైర్మన్లు శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, బుచ్చి రూరల్, అర్బన్ టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తాశ్రీనివాసరావు, టంగుటూరు మల్లారెడ్డి, కోవూరు,విడవలూరు,కొడవలూరు, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య పాల్గొన్నారు.

జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1 రెడీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ రెండు దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. అచంచలమైన అంకిత భావంతో అలరిస్తూ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు ఎదుగుదల కొనసాగుతూనే ఉంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం 'వసుధైవ కుటుంబం' నేపథ్యంతో మరింత వైభవంగా జరుగనుంది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1, రెడ్ కార్పెట్ పై బుల్లితెర తారలు, వెండి తెర ప్రముఖుల సందడి అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు, ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మొదటి భాగం అక్టోబర్ 11, శనివారం సాయంత్రం 5 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుంది. జీ తెలుగు ఇరవై సంవత్సరాల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఈ ఏడాది జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 వేడుక ఆసక్తికరంగా సాగనుంది. అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రసారం కానున్న రెడ్ కార్పెట్ కార్యక్రమంలో అందంగా ముస్తాబైన టాలీవుడ్ తారలు, ప్రముఖులు, బుల్లితెర నటీనటులు, ప్రత్యేక అతిథులు సందడి చేయనున్నారు. అంగరంగ వైభవంగా జరగనున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ కార్యక్రమం మొదటి భాగానికి ఎనర్జిటిక్ యాంకర్స్ ప్రదీప్ మాచిరాజు- శ్రీముఖి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. ప్రదీప్ కామెడీ పంచ్‌లు, శ్రీముఖి ఆకట్టుకునే మాటల కలబోతతో ఈ కార్యక్రమం ఆహ్లాదభరితంగా సాగనుంది.

కోటి సంతకాల సేకరణకు సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి)
గతంలో మంజూరు చేస్తే వాటిని ప్రైవేట్‌కు అప్పగించేందుకు నేటి ఫోటోలు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూ ఉండన్నారు.చంద్రబాబు నాయుడుకు ఇచ్చిన మాటలు తుంగలో తొక్కడం అలవాటేనని ఆయన తెలిపారు. కల్తీ మద్యం ఈ ప్రభుత్వ హయాంలో ఏరులై పారుతోందని కల్తీ మద్యంతో కొందరు నాయకులు సొమ్ము చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ వైసిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఇంటి యజమానులతో చర్చించి స్వయంగా వారి అభిప్రాయాలను సేకరించి సంతకాల సేకరణ చేయాల్సి ఉంటుందన్నారు. నవంబర్ 26న రాష్ట్ర గవర్నర్‌ను కలిసి కోటి సంతకాల రసీదులను ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా అవినీతి రుచులు మునిగిపోయారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, విజయలక్ష్మి, జడ్పిటి సభ్యులు బందెల వెంకట రమణయ్య, ఎంపీటీసీ సభ్యులు విజయ కుమార్ రెడ్డి,శివ, నవీద్ భాష, వెంకటేశ్వర్లు,నాయకులు నెల్లూరు శివప్రసాద్, దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, తేజ రెడ్డి, చెంగా రెడ్డి, దిలీప్ రెడ్డి, మురళి,అగ్ని, సుబ్రమణ్యం, జమీల్, సుధీర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, రఘుపాల్గొన్నారు.

జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశాభివృద్ధికి బాటలు :ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేస్తాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రతి ఇంట్లో దీపావలి కాంతులు వెల్లివిరుస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పీఎస్ఆర్‌కన్వెన్షన్ సెంటర్‌లోనిర్వహించిన జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు, వ్యాపారులకు కలిగే మేలును ఆయన వివరించారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి.. జీఎస్టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా 'వుయ్ సపోర్ట్ జీఎస్టీ' అనే బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి



ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు ఆదేశాలతో జీఎస్టీ పై ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించేలా జీఎస్టీ సంస్కరణలు చేపట్టిందన్నారు.ఈ సంస్కరణలను స్వాగతిస్తూ, రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీఎస్టీ అంశంపై ఈ నెల 16న ప్రధానినరేంద్ర మోడీ కర్నూలులో పర్యటిస్తున్నట్లు వెల్లడించారు.జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూతమ ఆహ్వానం మేరకు అడిగిన వెంటనే జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమానికి హాజరైన ఎంపీ వేమిరెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్, ప్రోగ్రాం కన్వీనర్ కృష్ణమోహన్, మదీన వాచ్ అధినేత ఇంతియాజ్, ఏసీసీ రాష్ట్ర అధ్యక్షులు రంగయ్యనాయుడు, నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమ పథకాలను పునరుద్ధించండి

విశాలాంధ్ర - పొదలకూరు : గత ప్రభుత్వాల హయాంలోని జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లాఅధ్యక్షులు మన్నెపల్లి సురేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం అనేక జీ.ఓ.లను విడుదల చేసే, ప్రభుత్వాలు మీడియా అక్రిడిటేషన్ జీ.ఓ. ఇచ్చి, నోటిఫికేషన్ విడుదల చేయడంలో తీవ్ర ఆలస్యం చేస్తూ ఉండటం వల్ల వర్కింగ్ జర్నలిస్టులు అభద్రతా భావానికి గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రాని మీడియా జర్నలిస్టులు అందరికీ సులభతరంగా అక్రిడేషన్ మంజురయ్యే విధంగా జూలైలో ఇచ్చిన జీవో ప్రకారం తక్షణమే నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంక్షేమ నిధి తక్షణమే పునరుద్ధదించాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డు పరిమితి రెండు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని శ్రీరామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల మీద, పత్రిక కార్యాలయాల మీద దాడులు జరుగుతున్న నేపధ్యంలో తక్షణమే మీడియా దాడుల నిరోధక కమిటీని ఏర్పాటు చేయాలని వారు కోరారు. పున్నమి పత్రిక ఎడిటర్ కోటేశ్వరరావు సతీమణి అకాల మరణానికి చింతిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం.పీ.ఎ నెల్లూరు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కామంచి హాజరత్ ప్రధాన కార్యదర్శి మేకల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు కల్లూరు సుధాకర్ రెడ్డి మరియు ఏ.పీ.ఎం.పీ.ఎ కుటుంబ సభ్యులు పొదలకూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

గుడిలో చోరీ..దొంగను పట్టుకోవడంలో పోలీసుల నిర్లక్ష్యం.!

జలదంకి పోలీసులకు అన్నవరం గ్రామస్థుల సూటి ప్రశ్న..

విశాలాంధ్ర-జలదంకి: టెక్నాలజీ అందుబాటులో ఉన్నా గుడిలో చోరీ చేసిన దొంగను అరెస్టు ఎందుకు చేయలేదు? అంటూ అన్నవరం గ్రామస్థులు జలదంకి పోలీసుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మంగారి ఆలయంలో చోరీ జరిగి నెలరోజులు జరిగినా, దేవాలయంలో 2 సీసీ కెమెరాలు, గ్రామంలో ఆలయ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉన్నా,కెమెరాలలో స్పష్టం గా కనిపిస్తున్నా దొంగను పట్టుకొవడంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం పూనూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పెద్ద పెద్ద చోరీలలో నిందితులను టెక్నాలజీ సాయంతో కొన్ని గంటల వ్యవధి లోనే పోలీసులు గుర్తిసు _న్నారని,చోరీ సొత్తును రికవరీ చేస్తున్నారన్నారు. అయితే అన్నవరం బ్రహ్మంగారి గుడిలో చోరీ విషయంలో పోలీసులు నిందితుని అరెస్టు, సొత్తును రికవరీలో వెనకడుగు వేస్తున్నారన్నారు. ఇప్పటికీ నెలరోజులు గడిచి పోయాయని, రెండున్నర గ్రాముల తాళిబొట్టులు అమ్మవారివి చోరీ జరిగాయని, నిందితుని గుర్తించి రికవరీ చేయలేకపోతే విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈచోరీ విషయంపై ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిందితులను గుర్తించా ల్సిందిగా అధికారులను ఆదేశించినా కూడా పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నవరం గ్రామంలో రేషన్ అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొంతమందికే రేషన్ అందుతుందన్నారు. రేషన్ కోసం వచ్చిన కొంతమందికి బియ్యానికి బదులు కేజీ కి 16 రూపాయలు వంతున నగదు తీసుకొమ్మని డీలర్ చెబుతున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం లోనే రేషన్ పేదలకు కరెక్ట్ టైమ్‌లో అందేదని, ప్రస్తుత టీడీపీ ప్రభుత్వంలో 3నెలలుగా రేషన్ బియ్యం కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కంచి కృష్ణారెడ్డి అన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-కావలి : 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా ఐసిడియస్ ఆధ్వర్యంలో డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ సహకారంతో ముసునూరు ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, చంద్రబాబు కాలనీ అంగనవాడీ కేంద్రాలు సంయుక్తంగా పోషకాహారాల ఎక్సిబిషన్, సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, లింగ నిర్ధారణ నిషేధ కమిటీ సభ్యుడు యం.మాలకొండారెడ్డి, ఐసిడియస్ సూపర్ వైజర్ సుభాషిణి, అంగనవాడీ టీచర్లు రమాదేవి, దీనకుమారి, శివలీల, సుశీల, విజయలత, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మనోహరరెడ్డి మాట్లాడుతూ పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ఆకుకూరలు, చిరుధాన్యాల ప్రాముఖ్యత తెలిపారు. డైరెక్టర్ తాతిరెడ్డి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లలను తల్లులు సమతుల ఆహారం తీసుకుంటే భవిష్యత్తులో రోగాలు దరిచేరవన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించే విధంగా చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయు డుని కలిసి చేనేత కార్మికుల నాయకులు వినతిపత్రం గురువారం అందజేశారు. చేనేత కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, నూలు కొనుగోలు నుండి, చీరలు తయారు చేసే అమ్మకం చేసే వరకు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేలా సాయం చేయాలని వెంకయ్య నాయుడుని కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఆయన వారికి హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి,బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు, బిజెపి నాయకులు ఆరుమూళ్ళ మురళి, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వేరుశెనగ రైతులకు రెండు రోజుల శిక్షణ

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని నారికేల్లపల్లి పంచాయతీ కార్యాలయంలో వేరుశనగ రైతులకు రెండు రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జోష్ణ రాణి తెలిపారు. గురువారం మండలంలో నీ పంటపాలెం,నారికేలపల్లి గ్రామాలలో వేరుశెనగరైతులకు రెండు రోజులశిక్షణాకార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ నూనెగింజల పథకంలో భాగంగా వ్యవసాయం పరిశోధన కేంద్రం శాస్త్రవేతలు,వ్యవసాయ శాఖ అధికారులు గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వేరుశెనగ సాగులో మెలకువలు, చీడపీడలు అరికట్టడానికి పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి, అధిక, నాణ్యమైన దిగుబడి కొరకు పాటించవలసిన పద్ధతులను వివరించారు. అనంతరం పొలాన్ని సందర్శించి వేరుశెనగ పంటను ఆశించే చీడపీడలు, తెగుళ్లను ఏ విధంగా గుర్తించలో వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీ దేవి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయ్ కుమార్ నాయక్, స్థానిక వరి పరిశోదనా కేంద్రం శాస్త్రవేత్త పరమ శివం, మండలవ్యవసాయాదికారిణి జ్యోత్స్నరాణి, వ్యవసాయ విస్తరణాధికారి దేవరాజ్, గ్రామ వ్యవసాయ సహాయకులు రమణమ్మ, అబ్దుల్ కరీం,ప్రసన్న, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు చూపు కోల్పోయిన గిరిజనుడు

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు తూర్పు డొంక పొలాల్లో పిడుగు పడటంతో ఓ గిరిజనుడి కి చూపు కోల్పోయాడు. శనగ సీనయ్య గిరిజనుడు తూర్పు డొంక లోని కట్టమీద పొలాల్లో కాపురం ఉంటున్నాడు. బుధవారం రాత్రి వర్షాలకు ఉరుములు మెరుపులు వచ్చి సమీపంలో పిడుగు పడింది. ఆ పిడుగుపాటును దగ్గర నుంచి చూసిన సీనయ్యకు కుడి కన్ను చూపు కోల్పోయాడు. ఈ మేరకు వీఆర్వో నాగార్జున రెడ్డి పరి శీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపారు.

అందరినీ అక్షరాస్యులను చేద్దాం

విశాలాంధ్ర -రాపూరు : జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాసులైన వారందరినీ అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు గ్రామాలలో బోధన తరగతులను నిర్వహించామని ఏపిఎం చంద్రశేఖర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాపూరు మండలంలోని 1800 మంది నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు 180 మంది విద్యా వాలంటీర్లను ఎంపిక చేసుకొని వారి ద్వారా గ్రామాలలో గురువారం నుండి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భవాని గ్రామాలలో శిక్షణా తరగతులు నిర్వహించేందుకు వెలుగు కార్యాలయంలో విద్యావాలంటీర్లకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం ఎం. చంద్రశేఖర్, ఏఓ, ఎంఈఓ, అంగన్వాడి సూపర్వైజర్, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

ఈశ్వరెడ్డి మృతికి సంతాపం

విశాలాంధ్ర-రాపూరు: ఏపూరుకు చెందిన కార్ ఓనర్ ఈశ్వరెడ్డి హఠత్మరణం చెందాడు. రాపూరులోని కార్ ఓనర్స్, డ్రైవర్స్ యునియన్ సభ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్ పార్కింగ్‌లో ఈశ్వరెడ్డిచిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.

పింఛన్ల పంపిణీపై ఎంపీడీఓ విచారణ

విశాలాంధ్ర-కలువాయి : స్థానిక ముస్లిం పాలెంలో గురువారం పింఛన్ల పంపిణీలో పంచాయతీ చెందిన ఒక వ్యక్తి నగదు వసూలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఎంపీడీవో ఏ.శైలజ విచారణ చేపట్టారు. ముస్లిం పాలెంలో పింఛన్లు తీసుకునే లబ్ధిదారులు నీటి కొరత ఉన్న నేపథ్యంలో పంచాయతీ సంబంధించిన నీటి కొరత లేకుండా చేశారని తెలిపితే షాపు వద్ద ఫోటో తీసి అసత్య ఆరోపణలు చేశారు. రాజకీయంగా అసత్యపు ఆరోపణలు చేశారని పింఛన్ పంపిణి విషయంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని లబ్ధిదారులు ఎంపీడీవోకు తెలియజేశారు. నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేయనున్నట్లు ఎంపీడీవో శైలజ తెలిపారు.

కుల్లూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం

విశాలాంధ్ర-కలువాయి : మండలంలోని కూల్లూరు అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సూపర్వైజర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో పో షణ మాసం కార్యక్రమం జరిగింది. చిన్నపిల్లలకు బాలింతలకు అందజేసే పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రామ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర - పొదలకూరు : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పొదలకూరు ఎంఈఓ - 2 శోభనాద్రి సూచించారు. పొదలకూరులోని డివిఎన్ ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురు వారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతాయన్నారు. అండర్ 14,17 విభా గాల్లో జరిగే ఈపోటీల్లో మండలం లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. బాలురు ఉన్నత పాఠశాల పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ వసంత లక్ష్మి, ఉపాధ్యాయుడు రాజకుమార్ లు మాట్లాడుతూ క్రీడల ఆవశ్యకతను వివరించారు. కోఆర్డినేటర్లు సురేం ద్ర కుమార్, సునీత ఈ పోటీలను పర్యవేక్షించారు.

టైక్వాండో పోలీస్ క్రీడలకు రెఫ్రీగా పి.అఖిల్

విశాలాంధ్ర-కందుకూరు : ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్లోని శ్రీన గర్లో జరగబోవు 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ టోర్న మెంట్‌కు కందుకూరుకి చెందినటు వంటి పి.అఖిల్ న్యాయనిర్ణేతగా వ్యవ హరించ బోతున్నారాని ఆంధ్రప్రదేశ్ టైక్వాండో వైస్ ప్రెసిడెంట్ జిల్లా కార్యదర్శి ఎస్కె అబ్దుల్ సలాం తెలియజేశారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ టోర్న మెంట్‌లో మన రాష్ట్రం నుండి ఒక్కరే అర్హత సాధిం చడం అది కూడా మన కందుకూరు చెందిన వ్యక్తి కావడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్‌ను జిల్లా అధ్యక్షులు ఉన్నం వీరా స్వామి, జిల్లా తైక్వాండో సలహాదారులు గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి), కార్యదర్శి అబ్దుల్ సలాం, సహచర శిక్షకులు అభినందించారు.

మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి ఇప్పుడు రాజకీయాలా..!

వైసీపీ అధినేత జగన్‌కు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రప్పారప్పా అని రెచ్చగొట్టడానికే జగన్ రెడ్డి రోడ్ షోల అని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. వెంకటాచలం మండలం సర్వేపల్లిలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ నర్సీపట్నంలో జగన్ రెడ్డి ఏం చూస్తారు. రూ.500 కోట్లతో చేపట్టిన మెడికల్ కళాశాలకు వైసీపీ ప్రభుత్వంలో ఖర్చుపెట్టింది 10.70 కోట్లు మాత్రమే 2022 ఆగస్టులో జీఓ ఇచ్చి,డిసెంబర్లో శంకుస్థాపన చేసిన తర్వాత అది కారం కోల్పోయే నాటికి 14 శాతం పనులు చేసి సరిపెట్టేశారు ఇప్పుడేమో నేనెళ్లి ఆ కాలేజ్ చూడాలంటూ హడావుడి చేస్తున్నారు రోడ్ షో పేరుతో ర్యాలీలు చేయడం,అమాయకులను బలితీసు కోవడం, ఆ తర్వాత రప్పారప్పా అని రెచ్చగొట్టడం వైసీపీకి అల వాటుగా మారిందన్నారు. రెంటపాళ్ల పర్యటనలో టైర్ల కింద నిండు ప్రాణాన్ని నలిపేసి ఆస్పత్రికి తీసుకెళ్లాలనే జ్ఞానం కూడా లేని వ్యక్తి జగన్ రెడ్డి ఇప్పుడు మళ్లీ 60 కిలోమీటర్ల పైన రోడ్ షో చేస్తారంట ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ప్రజల మేలుకోసమే పనిచేయాలి...కానీవారిప్రాణాలతోఆడుకోకూడదన్నారు. హైకోర్టు ముఖం మీద కొట్టినా ఆయనలో మార్పు లేదు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాల నిర్మిస్తే తప్పు ఏంటని సాక్షాత్తు హైకోర్టు ప్రశ్నిం చిందన్నారు. ఒక మాజీ సీఎంగా దానిని కూడా అర్థం చేసు కోలేకపోతున్నారు. పులివెందుల మెడికల్ కళాశాలను తప్ప మిగి లిన అన్ని కళాశాలల నిర్మాణాలను జగన్ రెడ్డి నిర్లక్ష్యం చేశార

న్నారు.వ్యక్తిగత స్వార్థాన్ని వీడి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సూచిస్తున్నాం మొన్న కల్తీ మద్యం విషయం వెలుగులోకి రాగానే ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి చీల్చి చెండాడింది టీడీపి నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేసిపడేశాం. నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపామన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా రూ.3500 కోట్లతో కల్తీ మద్యస్కాంచేసిన వ్యక్తి జగన్ రెడ్డి రూ.200 కోట్ల స్కామ్‌కే ఢిల్లీలో సీఎం, డిప్యూటీ సీఎంలు నెలల తరబడి జైల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పటికైనా జగన్ రెడ్డి పద్ధతి మార్చుకుని నడుచుకుంటే బాగుంటుంది అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు.

వింజమూరు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

విశాలాంధ్ర-కావలి : వింజమూరు మండల పరిషత్ అధ్యక్షుడు మోహన్ రెడ్డిపై ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం చేశారు. ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రతులను కావలి ఆర్డీవో వంశీ కృష్ణ కి 8 మంది ఎంపీటీసీల బృందం గురువారం అందజేసింది. గత నాలుగు సంవత్స రాలుగా మండల సమావేశాలు నిర్వహిం చకపోవడం, అలాగే మండల అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించక పోవడం వంటి ఆరోపణలు ఎంపీటీసీలు చేశారు. దీంతో మండల అభివృద్ధి కుంటు పడిందని, ప్రజల సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.

19న మందాకృష్ణ మాదిగ సభకు వేలాది మంది తరలి రావాలి

విశాలాంధ్ర - పొదలకూరు : పద్మశ్రీ మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం పొదలకూరులోనే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో స్థానిక సర్వేపల్లి నియోజకవర్గస్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి సూరిపాక ఉదయ కృష్ణ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగపాల్గొని మాట్లాడుతూ 30 సంవత్సరాలు పాటు అలుపెరుగనిపోరాటం చేసి నేడు సాధించి ఎన్నో ఫలాలు జాతికి అంకితం చేసిన మహాజన నేత నెల్లూరు గడ్డపై అడుగు పెట్టే లోపల వేలాది మంది మాదిగలు తరలి వచ్చే విధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎవరికి వారు సిద్ధం కావాలని ఈనెలలో జరగబోయే మండల స్థాయి సమావేశాలు ప్రతీ మాదిగ బిడ్డ విజవంతం చేయాలని వారు కోరారు అదేవిదంగా , ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగలు మాట్లాడుతూ ఈనెల 19 న మందకృష్ణ మాదిగ పర్యటన జయప్రదం చేయాలని ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నాయకులు ఎవరికీ వారు జయప్రదం చేయుటకై పనిలో ఉండాలని మాదిగల ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసిన

గొప్ప నేత అలాంటి నాయకుడి రాకను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండల కన్వీనర్లను ఇన్చార్జిని ఎన్ను కోవడం జరిగింది.పొదలకూరు ఎమ్మార్పీఎస్ మండలం కన్వీనర్ సబ్బు వెంకటేశ్వర్లు మాదిగ మండల కన్వీనర్ పలిగిలి పెంచలయ్య మాదిగ మనుబోలు మండల ఎంఎస్పి కన్వీనర్ కాలేపు పెంచలేమాదిగ. ఎమ్మార్పీఎస్ కన్వీనర్ తాడిపత్రి మాతయ్య మాదిగ వెంకటాచలం మండలం మండల ఇన్చార్జి మంద నరేష్ మాదిగనిర్మించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల అధ్యక్షులు కొంగి రమణయ్య మాదిగ, శేఖర్ మాదిగ, పెంచలమాదిగ ,మహేష్ మాదిగ, చిన్న మాదిగ ,లక్ష్మణ్ మాదిగ మస్తానయ్య మాదిగ నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపి డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణ వైసీపీ పార్టీ కార్యాల యం రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైసీపి డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ఆవిష్క రించిన, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వైసీపీ పార్టీ కార్యకర్తలకు ఎటువంటి సమస్య ఉన్నా ఈ బుక్‌లో క్యూ కోడ్ ద్వారా పొందు పరచు కోవాలని తెలియ చేశారు. ఈకార్య క్రమంలో వైసీపీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి మరియు ఉపాధ్యక్షులు, జంపని రాఘ వులు, గంధం ప్రసన్నాంజనేయులు జిల్లా అధికార ప్రతినిధి, పందిటి కామరాజు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, దామిశెట్టి సుదీర్

నాయుడు వైసీపీ నాయకులు, షేక్ నాయబ్ రసూల్ వైసీపీ పట్టణ నాయకులు షావుల్ మాజీ కౌన్సిలర్ నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి మాజీ కౌన్సిలర్, కలిగి శ్రీనివాసులు రెడ్డి మాజీ కౌన్సిలర్, నంబూరి వెంకటేశ్వర్ రెడ్డి రైతు విభాగం, మండలి కృష్ణారావు వైసీపీ నాయకులు, కుందుర్తి శ్రీనివాసులు కుందుర్తి కామయ్య మాజీ కౌన్సిలర్, దామెర్ల నాగేశ్వరమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు, వెంగల్ శెట్టి కళ్యాణి వైసిపి నాయకులు, తదితరులు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేజీబీవీ విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర - ఉలవపాడు : మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయం విద్యార్థిని రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కిలారి సింధు తెలియజేశారు. ఈనెల 7వ తేదీ సింగరాయకొండ ప్రభు త్వం జూనియర్ కళాశాల గ్రౌండ్లో జరిగిన అథ్లెటిక్స్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో బాలికల విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో ఇంటర్ సెంకండ్ ఇయర్ చదువుతున్న తాట వాణి రెండవ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ విద్యార్థిని వచ్చే నెలలో ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 19 పోటీల్లో పాల్గొంటుందని వ్యాయామ ఉపాధ్యా యురాలు శ్రీలక్ష్మి చెప్పారు. విద్యార్థిని ని విద్యాలయం ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బి. వెంకటేశ్వరమ్మ, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు అభినందించారు.

అభివృద్ధి పేరుతో అవినీతి.!

అడుగడునా గుంతల రోడ్

వేసిన కొద్ది రోజులకే తారు రోడ్ ధ్వంసం

అధికారుల తీరుపై విమర్శలు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు నుండి వెంకటాద్రిపాలెం వరకు ఈ మధ్యకాలంలో ఏర్పాటు చేసిన తారు రోడ్డు న చూస్తే అధికారులకు కాంట్రాక్టర్లకు మధ్య కుదిరిన లోపాయి కారు ఒప్పందాలు స్పష్టమవుతాయి తారు రోడ్డు వేసి కనీసం నెలరోజులు గడవకముందే 100 మీటర్లు పొడవునా గుంతలు ఏర్పడి మధ్యలో బద్దల బద్దలుగా పగలడంతో అటు గుండా వెళ్లే ప్రయాణికులు ముక్కున వేలేసుకుంటున్నారు గతంలో ఎన్నో రోడ్డులు నిర్మించారు అభివృద్ధి కోసం అనేక కాంట్రాక్టులు చేసినప్పటికీ ఎక్కడో ఏదో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయి కాని ఇలా వేసిన మూడు నాళ్లకే మూడు వంతులు పగిలిపోవటం వంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని స్థానికులు చర్చించుకుంటున్నారు అధికారులు వసూళ్లకు లోబడి కాంట్రాక్టర్లు ఇచ్చే మామూలకు లొంగి నచ్చిన చోట సంతకాలు పెట్టడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనకరంగా కాంట్రాక్టు నిర్వహించాల్సింది పోయి కాంట్రాక్టర్కు లాభాలు తెచ్చిపెట్టే దానికి కోసం అభివృద్ధి అని పేరు పెట్టి దోచుకుంటున్నారని స్థానికులు గుసగుసలాడుతున్నారు ఇక్కడ పరిస్థితి చూస్తే నూతనంగా రోడ్డు వేశారని సంతోషపడాలా వేసిన రోడ్డు మూడున్నాళ్లకే బద్దలు బద్దలుగా పగిలిందని బాధపడాలా అర్థం కాని పరిస్థితిలో వెంకటాద్రిపాలెం ప్రజలు అయోమయంలో ఉన్నారు

ఈ రోడ్డు నిర్మిస్తున్న సమయంలో జరుగుతున్న పరిస్థితిని చూసి పనితీరును గమనించిన విశాలాంధ్ర మేమింతే మా పనితీరు అంతే శీర్షికతో కథనం ప్రచురించినప్పటికీ అధికారుల్లో మార్పు రాలేదు. ఇక్కడ పనితీరు గురించి వాళ్ళకి పలుమార్లు గుర్తుచేసిన కాంట్రాక్టర్ దగ్గర తీసుకున్న డబ్బులకు న్యాయం చేయాలని లేక స్వామి భక్తి చాటుకోవాలని వారు చేసిన పనికి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా తయారైందని పలువురు వాపోతున్నారు ఇలాంటి అధికారుల పనితీరును ఎండగట్టకపోగా వారికి వత్తాసు పలుకుతున్న పలువురి పై విమర్శలు చేస్తున్నారు ఒకవైపు రోడ్డు బద్దల బద్దలుగా పగిలి కంటికి కనబడుతుంటే రకరకాల సాకులు చెప్పడంపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ జరిగిన అవినీతిపై విచారణ నిర్వహించి దీనికి కారకులైన వారిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మానవత్వానికి మచ్చగా మిగిలిన ఘోర సంఘటన ఆమ్ ఆద్మీ పార్టీ

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం దారకానిపాడు గ్రామంలో చోటుచేసుకున్న ఈ దారుణ సంఘటన మానవత్వానికి మచ్చ. మిత్రుడి భార్యతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, ప్రాణాలు తీసే స్థాయికి వెళ్లడం అమానుషం. నిందితుడి గత చరిత్రను పరిశీలిస్తే, అతనికి నేరప్రవృత్తి ఉన్నట్లు స్పష్టంగా కనపడుతుంది. బాధిత మహిళ భర్తతో పాటు అతని తమ్ముళ్లను నమ్మించి పిలిపించి, కారుతో తొక్కించి చంపే ప్రయత్నం చేయడం, అదికూడా చనిపోయే వరకు నిర్భయంగా తొక్కించడం అతని మానసిక దారుణతను చూపిస్తుంది. ఇలాంటి వ్యక్తిని కఠిన చట్టాలతో శిక్షించకపోతే, రేపు మిగతా కుటుంబ సభ్యుల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని నిందితుడిని కఠినంగా శిక్షించాలి అని మేము డిమాండ్ చేస్తున్నాం. తప్పు చేసిన వారిని నిందితులుగా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత. బాధిత కుటుంబానికి కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా అందరూ అండగా నిలవాలి. ఆమ్ ఆద్మీ పార్టీగా మేము బాధిత కుటుంబానికి సంపూర్ణ మద్దతుగా ఉంటామని, త్వరలో వారిని ప్రత్యక్షంగా పరామర్శిస్తానని తెలియజేస్తున్నాను. ఇంకా ప్రభుత్వం తక్షణమే గాయపడిన ఇద్దరి చికిత్స ఖర్చులను భరించాలి. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి వారికి ఆర్థిక సహాయం, అలాగే ఒక ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని, కూటమి నేతలను కోరారు.

రూ.200 కోసమే రెండు హత్యలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇద్దరు నిందితుల్లో కే.మనోజ్ 19 ఏళ్లకే 12 కేసులు,మధిర సాయి 20 ఏళ్లకే మూడు కేసులు,ఇందులో వృద్ధురాలి పై అత్యాచారం కేసు నేరస్తులు కాదు వారు నరరూప రాక్షసులు. మనుషులు కాదు. వారు మానవ మృగాలు నెల్లూరు సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం జరిగిన రెండు హత్యలు దర్యాప్తులోవిస్తుపోయేనిజాలుడబల్ మర్డర్ కేసులో నిందితులుఇద్దరూ కరుడుగట్టిన నేరస్తులు,వేటాడే మానవ మృగాలుఅసలు ఇలాంటి ఈ సమాజం లో ఎంత ప్రమాదకారులో ఈ డబుల్ మర్డర్ జరిగిన విధానం చూస్తే అర్థం అవుతుందిమృతుడు శివని 500 అడిగారు, లేదు అనడంతో 200 అయినా ఇవ్వాలని బెదిరించారు. లేదు అనడంతో కర్రలు, కత్తులు, రాళ్లతో కొట్టి కొట్టి తరిమారు, తప్పించుకుందామని పరిగెత్తినా వదలలేదు,ఈ లోపు మరో మృతుడు పోలయ్య అటు వెళుతూఇదేంటని నేరస్తులను ప్రశ్నించాడు అంతే పోలయ్యను డబ్బులు అడిగారు. లేదని చెప్పడంతో పోలయ్య ను కూడా శివ మాదిరే కత్తులతో పొడిచి,రాళ్లతో తలపగల గొట్టి ఊపిరి వుండగానే సుమారు 100 నుండి 200 మీటర్లు రోడ్డు పై ఈడ్చుకొని వచ్చి జాఫర్ కాలువ లో పడేసారు.నగరం లోనే కాదు నగర శివారుల్లో పోలీసులు గస్తీ కాసి ఇలాంటిగంజాయిబ్యాచ్,మానవ మృగాల పని పట్టుకుంటే గుంటూరు,విజయ వాడల్లో బ్లేడ్ బ్యాచ్ ల్లాగా నెల్లూరు కూడా ఇలాంటి నేరస్థులు అడ్డాగా మారిపోతుంది గంటల్లో నే నేరస్తులను పట్టుకున్నపోలీసులుపోలీసులు నేరం జరిగాక నేరస్తులను పట్టుకుంటున్నారు సరే నేరాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలినెల్లూరు నగరంలో సీసీ కెమెరాలు నిర్వహణపై మరోసారి విమర్శలు వస్తున్నాయి.సిసి కెమెరాలు అనేవి నేరాలు అరికట్టడం లో కీలక పాత్ర పోషిస్తాయి అలాంటిది జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాలు అనేవి ఉండాల్సిన స్థాయిలో లేవు ఇప్పటికే నెల్లూరు లో జరిగిన జరుగుతున్న హత్యలు తలచుకుంటేనే సామాన్య ప్రజలు వణికి పోయే పరిస్థితి వుంది,పోలీసులు ప్రజల్లో శాంతి భద్రతలు కల్పించాలిఓ పోలీసులు వైపు పెద్ద రౌడీ షీటర్లనుజైలుకుపంపిస్తూ,కౌన్సిలింగ్ ఇస్తూ వున్నా పోకిరీలు మాత్రం చెలరేగి పోతున్నారు.నెల్లూరు లో బైక్ సైలెన్సర్ లుమార్చి భయంకరంగా సౌండ్ వచ్చేలా సైలెన్సర్లు బిగించి రాక్షస ఆనందం పొందుతున్న పోకిరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలి.ఆటోల్లో పెద్ద పెద్ద సౌండ్ లతో స్పీకర్లు ఏర్పాటు చేసి అడ్డ సిద్ధంగా ఆటోలు నడుపుతూ నగరం లో పెట్రేగి పోతున్నారు, పోలీసులు వీరిపై నిఘా పెట్టాలిమద్యం మత్తులో ఉన్న ఇద్దరు కసాయిలు.దారిన వెళ్లే వారిని అటకాయించారు. రూ.500 ఇవ్వాలని కోరారు. లేవని చెబితే రూ.200 అయినా ఇవ్వాలని పట్టుబట్టారు. అవీ లేవనడంతో ఆగ్రహంతో రెచ్చిపోయారు. ఆ కిరాతకుల దెబ్బకు చెల్లాచెదురుగా పరుగులు తీయగా.. ఒకరిని దొరకపుచ్చుకుని ఘోరంగా హత్య చేశారు. ఆ దారుణాన్ని చూసిన మరోవ్యక్తిప్రాణాలనూ గాలిలో కలిపేశారు. శవాలు కూడా కనిపించకుండా కాలువలో పడేసి పరారయ్యారు. నెల్లూరు నగరంలో.. సినీ ఫక్కీలో జరిగిన ఈ దారుణ ఉదంతంలోని నిందితులను పోలీసులు గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు.నగరంలోని తిక్కన పార్కు వద్ద జాఫర్ సాహెబ్ కాలువలో రెండు మృతదేహాలను స్థానికులు మంగళవారం గుర్తించారు. ఆ సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాలను వెలికి తీయించి.. దర్యాప్తు చేపట్టారు. కత్తులు, బండరాళ్లతో హత్య చేసి.. కాలువలో పడేసినట్లు నిర్ధారణకు వచ్చారు. హతుల్లో ఒకరు స్థానికంగా గుడారంలో ఉండే పోలయ్యగా,మరొకరు కడపకు చెందిన శివగా గుర్తించారు. శివ కొంత కాలంగా నెల్లూరులో ఉంటూక్యాటరింగ్ పనులకు వెళుతున్నారు. ఇతడికి మద్యం వ్యసనం ఉంది. తాగి పెన్నానదిలో

నిద్రపోతుంటారు. సోమవారం రాత్రి శివతో పాటు నలుగురు స్నేహితులు పెన్నా వారధి వద్దకు వెళుతుండగా.. అక్కడే ఉన్న పాత నేరస్థులు సాయి శంకర్, మనోజ్ అడ్డుకున్నారు. డబ్బులు ఇవ్వాలని, లేదంటే చంపేస్తామని బెదిరించారు. ఆ క్రమంలో వారి మధ్య గొడవ జరిగింది. స్నేహితులు నలుగురు పరారవగా- శివపై పాత నేరస్థులు దాడికి పాల్పడ్డారు. ఆగ్రహంతో కత్తులు, రాళ్లతో విచక్షణా రహితంగా కొట్టారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న పోలయ్య చూసి ప్రశ్నించగా.. నగదు ఇవ్వాలని అతడిని కూడా బెదిరించారు. లేవని చెప్పడంతో అతడిపైనా దాడికి తెగబడ్డారు.కొన ఊపిరితో ఉండగానే శివ, పోలయ్యను జాఫర్ సాహెబ్ కాలువలో పడేశారు. అనంతరం అక్కడి నుంచి నిందితులు పరారయ్యారు. మనోజ్పై ముత్తుకూరు పీఎస్లో వృద్ధురాలిపై అత్యాచారయత్నం కేసు ఉంది. శివతో పాటు వెళ్లిన నలుగురిని పోలీసులు గుర్తించారు. వారి ద్వారా హత్యకు పాల్పడిన నిందితులను కనుగొన్నారు. నిందితుల్లో మనోజ్ పై ముత్తుకూరు పోలీసు స్టేషన్లో 12 కేసులు ఉండగా.. సాయిశంకర్పై సంతపేట, చిన్నబజారు, వేదాయపాళెం పోలీసు స్టేషన్లలో మూడు కేసులు ఉండటం గమనార్హం.

ఘనంగా "స్వచ్ఛోత్సవ్" కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, నెల్లూరు కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం రోజున "స్వచ్ఛోత్సవ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ?నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో శ్రీకృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలసి పరిసరాలను శుభ్రం చేసి ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత శ్రీ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్వచ్ఛత మీద అవగాహన కలిగించారు, ఈ అవగాహన సదస్సులో క్షేత్ర ప్రచార సహాయకులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ భారత ప్రభుత్వం, నెల్లూరు. పి హరికృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం దేశ పౌరులను పరిశుభ్రతా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించి, "పరిశుభ్రతే సేవ" అనే సందేశాన్ని వ్యాప్తి చేసి ప్రజలలో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచి అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధంగా జీవించాలని ఆయన తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు

అందజేయడం జరిగింది. తదుపరి స్వచ్ఛతా ప్రతిజ్ఞ లో అందరు పాల్గొని తాము స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో ఏ.మహేంద్ర రెడ్డి,డివైఓ మేర యువ భారత్, సుధారాణి డీన్ శ్రీకృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్‌ను పరిశీలించిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం నెల్లూరులో పర్యటించనున్న నేపథ్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి నారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ , కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత, ఇతర అధికారులు, నాయకులు నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్‌ను పరిశీలించారు. గురువారం సాయంత్రం నెల్లూరు–మైపాడు రహదారి వద్దకు వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి.ఈ సందర్భంగా అధికారులతో కలిసి ఏర్పాట్లపై చర్చించారు. సీఎం పర్యటించే ప్రాంతాలు, ఫొటో సెషన్ ఏర్పాట్లు వంటి వాటిపై ఆరా తీశారు. స్మార్ట్ స్ట్రీట్‌లో ఏర్పాటు చేసిన వసతులపై తెలుసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

నిరాహార దీక్షలు విజయవంతం చేయండి : వీఆర్ఏ సంఘం పిలుపు

విశాలాంధ్ర-ఉదయగిరి : వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 13 14 తేదీలలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తాము తలపెట్టే నిరాహార దీక్షల విజయవంతం చేయాలని వీఆర్ఏల సంఘ నాయకులు గురువారం తెలిపారు విజయవాడలో 15వ తేదీ చేపట్టే ఆందోళన కార్యక్రమం గురించి మండలంలోని వీఆర్ఏలు గురువారం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. 13 14 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ఆయా తాసిల్దార్ కార్యాల యాల ముందు దీక్షలు చేపడతామని అనంతరం విజయవాడలోని అలం కార్ సెంటర్ దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలు ధర్నా చేపడతామని వినతిపత్రంలో తెలియజేశారు అనంతరం గ్రామ సహాయకులకు వెంటనే పే స్కేల్ ఇవ్వాలని అర్హత ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతి కల్పిం చాలని రికార్డ్ అసిస్టెంట్ వాచ్మెన్ అటెండర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని ఏండ్ల తరబడి నామినేలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని అటెండర్ నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20% నుండి 70% వరకు పెంచాలని అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని మహిళ వీఆర్ఏలకు జీతం తో కూడిన 150 రోజులు పసుతి సెలవులు రెండు కాన్పులకు వర్తింప జేయాలని న్యాయమైన వీఆర్ఏల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరిష్కరించే దిశగా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం దుర్గయ్య వెంగయ్య పిచ్చయ్య షేక్ హజరత్ హుస్సేన్ భాష ప్రకాశం శేషయ్య శ్రీనివాసులు అరబ్బు తదితరులు పాల్గొన్నారు

కట్టువపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం

విశాలాంధ్ర - మనుబోలు :మండలంలోని కట్టువపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గురువారం మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్.ఆదినారాయణమ్మ ఆధ్వర్యంలో 8వ జాతీయ పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు చిన్నారులకు మహిళలకు పోషకాహారం పై అవగాహన కలిపించారు. అలాగే జంక్ ఫుడ్ వినియోగం తగ్గించి పిల్లల్లో ఊబకాయాన్ని నివారించాలని సూచించారు.చక్కెర,ఉప్పు, నూనెలను తక్కువమోతాదులో వాడుకోవాలని తెలియజేశారు.ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం,శారీరిక ఎదుగుదల గురించి అంగన్వాడీ కేంద్రంలో అందించే పోస్ష్టాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉన్నవారికి మొదటి కాన్పు గర్భవతులు మరియు రెండవ కాన్పు గర్భవతులు ప్రధానమంత్రి మాతృ వందన యువజన పథకం నకు సంబంధించిన అంగనవాడి కార్యకర్త దగ్గరకు వచ్చి పేరు నమోదు చేయించుకోవలసినదిగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు: పివి రమణమ్మ, రాధా, ఉమామహేశ్వరి, కల్పన, పద్మమ్మ ,పి.రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి వైద్యుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య,

ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందమారై డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు చేస్తున్న సమ్మెకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) చిత్తూరు జిల్లా సమితి సంపూర్ణమైన మద్దతును ప్రకటించింది. గురువారం జరిగిన ఆశ ముఖ్యుల సమావేశం రాజేశ్వరి హంస అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమారై మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యుల తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేయు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారి న్యాయమైన డిమాండ్లైన పీజీ ఇన్ సర్వీసును కొనసాగించాలని, ట్రైబల్ అలవెన్స్, 2020 బ్యాచ్ నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, కాల పరిమితితో కూడిన ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్న తరువాత పీహెచ్‌సీలలో పనిచేసే వైద్యులకు ప్రత్యేక రిజర్వేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం అర్హత సాధించేందుకు ఇన్ సర్వీస్ కోటను క్లినికల్ కోటాలో 30% నాన్ క్లినికల్ కోటాలో 50 శాతం అమలు చేసే వారిని తెలిపారు. ప్రభుత్వం దీన్ని సవరిస్తూ క్లినికల్ లో 15% నాన్ క్లినికల్ కోటాలో 30 శాతానికి కుదించిందన్నారు. పీజీ పూర్తి చేసిన వైద్యుల ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. నిర్దిష్ట కాల పరిమితిలో ప్రమోషన్లు కల్పించి వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించి సమ్మెను విరమింప చేసి రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న క్రమంలో ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. వైద్యుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) డిమాండ్ చేశారు. ప్రభుత్వం కళ్లు తెరిచి వైద్యుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమారై ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి రాజేశ్వరి హంస లక్ష్మి ఇందిర పుష్ప జయప్రద కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థి ధనుష్ యాదవ్‌కు నీట్‌లో ర్యాంక్

విశాలాంధ్ర-కార్వేటినగరం: జాతీయస్థాయిలో కేంద్రప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలో చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం డిఎం పురం పంచాయతీ సురప్ప నాయుడు కండిగ గ్రామానికి చెందిన ధనుష్ యాదవ్ జాతీయస్థాయిలో 60,282 ర్యాంకు సాధించి 720 మార్కులకు సాధించడం జరిగింది. గ్రామానికి చెందిన వై.రాధాకృష్ణ యాదవ్, వై.లోకేశ్వరిల కుమారుడు ధనుష్ యాదవ్ గ్రామీణ ప్రాంతంలో పుట్టి, పుత్తూరులో చదివి, అనంతరం విజయవాడలో చదివి నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణుడై ఎంబిబిఎస్‌కు ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ కళాశాల నెల్లూరులో సీట్ రావడం జరిగింది. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తపరిచారు. అదేవిధంగా పంచాయతీ మాజీ సర్పంచ్ పద్మావతి వెంకట ముని ధనుష్‌ను అభినందించారు. దీనికి ముందు రాధాకృష్ణ యాదవ్ కుమార్తె జోష్నప్రియ కూడా నీట్ పరీక్షల్లో జాతీయస్థాయిలో ఎంపికై ప్రభుత్వ సీట్ సాధించి చిత్తూరు అపోలో మూడవ సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్నది. ధనుష్ యాదవ్ తల్లి లోకేశ్వరి టీచరుగా పనిచేస్తున్నది. తండ్రి పై రాధాకృష్ణ యాదవ్ మాజీ ఎంపీటీసీగా పనిచేశారు.

జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజశేఖర్ ప్రారంభించారు. విద్యార్థులు కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించి... సమీపంలోని దుకాణదారులు, వ్యాపారులు, స్థానిక ప్రజలతో చర్చించారు. జీఎస్టీ 2.0 కొత్త సంస్కరణలు, వాటి ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యాపారాల పారదర్శకత, సౌలభ్యం, ఆర్థిక వృద్ధికి నూతన జీఎస్టీ ఎలా తోడ్పడుతుందో వివరించారు. వాణిజ్య విభాగ ఇన్‌ఛార్జ్ ఆర్. సాహితి సమన్వయం చేయగా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత చేగువేరాను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: చేగువేరా విప్లవకారుడు మాత్రమే కాదని ఆయన గొప్ప మానవతావాది అని చేగువేరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్ బాబు తెలియజేశారు. చేగువేరా వర్ధంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధ్యక్షులు గుండాల ఆదినారాయణ, దువ్వూరు దిలీప్ రెడ్డి ఓరేపల్లి బాబు శేఖర్ రెడ్డి మల్లికార్జునరెడ్డి జగన్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ఆరోగ్యం మెరుగు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడిందని శ్రీకాళహస్తి పట్టణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలు అన్నారు. జీఎస్టీ తగ్గింపుపై గురువారం పట్టణంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీఎస్టీ తగ్గడం వల్ల మందులు, మందులకు సంబంధించిన కిట్లు ధరలు తగ్గాయని, దీనివల్ల ఆపరేషన్ ఖర్చులు కూడా తగ్గాయని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు ఆరోగ్యంపై ప్రభావం పడిందని ప్రజలకు ప్రయోజనం ఉందని వివరించారు. ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఓట్ల దొంగతనం అరికడదాం.. రాజ్యాంగాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం గాజుమిట్ట కూడలిలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఓట్ చోర్- గద్దీ ఛోడ్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. రాహుల్ గాంధీ ఓట్ల దొంగతనాన్ని అరికట్టడం కోసం నిరంతరం కృషి చేస్తూ భారత ప్రజల ఓటు హక్కును కాపాడడం కోసం అలుపెరగని యోధుడు లాగా కృషి చేస్తూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం మరియు భారత్ ఎన్నికల కమిషన్ కలిసి ప్రజల యొక్క అత్యంత విలువైన ఓటు హక్కు ఏదైతే భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించినటువంటి ప్రజా ఆయుధం ఓటు హక్కు అటువంటి ఓటు హక్కును కూడా వీరు కొల్లగొట్టి దొంగతనం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నటువంటి వీరి బాగోతాన్ని బట్ట బయలు చేసి ప్రజా కోర్టులో పెట్టి ప్రజల యొక్క మద్దతు కోరుతూ ప్రతి పార్లమెంట్ నుండి ఒక లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏపీసీసీ అధ్యక్షులు షర్మిలమ్మ నాయకత్వంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరంలో పార్టీ శ్రేణులు సమక్షంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జీడి నెల్లూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె రమేష్ బాబు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గౌతమ్ రాజు, మహిళా నాయకురాలు రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు శివకుమార్ రెడ్డి, కొత్తగా నియమితులైన యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ నాయకులు ప్రిన్స్ కృష్ణ మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయకుమార్‌ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.

ఎంజీఎం ఇంట సీఎం కార్యక్రమాల పర్యవేక్షకులు పెందుర్తి వెంకటేష్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సీఎం కార్యక్రమాల నిర్వహణ పర్యవేక్షకులు, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ నారావారిపల్లె లో సీఏ నారా చంద్రబాబు కార్యక్రమాల అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుద్దూరు మయూర్ నివాసానికి గురువారం చేరుకున్నారు. తన అల్లుడు మయూర్, కుమార్తె ఐశ్వర్య లక్ష్మీ, మనవళ్లతో కాసేపు గడిపారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నారావారిపల్లిలో తనను ఆహ్వానం చారని చిన్న వయసు తన అల్లుడు మయూర్ పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ఛైర్మన్‌గా నియమితులు కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ ఛైర్మన్ గుద్దూరు మల్లికార్జునాయుడు. తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సేవింగ్స్'పై ప్రచారం

విశాలాంధ్ర-వెంకటగిరి: జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్) విధానం వలన సామాన్యులకు కూడా మేలు చేకూరుతుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పోలేరమ్మ గుడి వద్ద నుండి పాత బస్టాండ్ సెంటరు వరకు నిర్వహించిన 'జీఎస్టీ సూపర్ సేవింగ్స్ - అవగాహన ర్యాలీ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ వల్ల ధరలలో పారదర్శకత పెరిగి వినియోగదారులకు న్యాయమైన ధరలు లభిస్తాయి. మధ్యతరగతి ప్రజలు స్థానికంగా కొనుగోలు చేస్తే మరింత సేవింగ్స్ సాధించవచ్చు అని వివరించారు. పన్నుల సరళీకరణ ద్వారా ఉత్పత్తుల ధరలు తగ్గే అవకాశముందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారుల సంక్షేమం దృష్టిలో పెట్టుకున్నాయని ఎమ్మెల్యే రామకృష్ణ వివరించారు. ర్యాలీలో భాగంగా వ్యాపారులకు, కొనుగోలుదారులకు జీఎస్టీపై కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు లఘు ఉపన్యాసాలు నిర్వహించారు. ప్రజల్లో వాస్తవ అవగాహన పెంచి ఆదాయాన్ని పొదుపు చేయడమే లక్ష్యంగా ఈ ర్యాలీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీ విధానాన్ని మరింత ప్రజానుకూలంగా రూపొందిస్తోంది. దీన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రతి కుటుంబానికి తక్కువ ఖర్చుతో ఎక్కువ మేలు లభిస్తుంది" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్, పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, ప్రముఖ వ్యాపారస్తులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా కార్మికుల పొట్ట కొడతారా..

ఇదేమి దుర్మార్గమని అడిగితే కంపెనీ మూసేస్తారా

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: కంపెనీ ఎదుట మహిళా కార్మికుల ధర్నా.. నిరసన.తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కురుంజలం లోని భారత్ షూ కంపెనీ మేనేజర్, మ్యాన్ పవర్ కాంట్రాక్టర్‌ల నిర్వాకం పొట్టకూటి కోసం కుటుంబ పోషణ కోసం కాయకష్టం చేసి రాత్రింబవళ్ళు పని చేసిన కార్మికుల జీవితాలతో షూ కంపెనీ యాజమాన్యం చెలగాటం ఆడుతున్నారు. వరదయ్యపాలెం మండలం కురుంజలం వద్ద గల షూ కంపెనీలో గత మూడు నెలగా పని చేసిన కార్మికులకు (మహిళలు) వేతనాలు ఇవ్వకుండా, మా వేతనాలు ఇవ్వండి అని అడిగిన పాపానికి కంపెనీ మూసివేయడంతో కార్మికులు వీధినపడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కంపెనీ మేనేజర్, మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ నిర్వాకంతో ఆగ్రహం చెందిన మహిళా కార్మికులు గురువారం నిరసనగా కంపెనీ ఎదుట ధర్నా చేసి ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా మహిళా కార్మికులు మాట్లాడుతూ తమకు మూడు నెలగా వేతనాలు ఇవ్వకుండా, కంపెనీ మూసి వేసి కార్మికుల పొట్ట కొడుతూ తమ జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ మేనేజర్, మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ కుమ్మక్కై కార్మికులని మానసికంగా వేధిస్తున్నారని, వారిని ప్రశ్నించే వారు లేకపోవడంతో వారు కార్మికుల చట్టాలను ఉల్లంఘిస్తూ తమ స్వేదంతో పని చేయించుకుని తమ పొట్ట కొడుతున్నారని వారు కన్నీళ్ల పర్యంతమైనారు.కంపెనీ వ్యవహారాలపై పరిశ్రమల శాఖ కార్మికుల శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో కంపెనీ మేనేజర్ మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ ఆగడాలు మితిమీరుతున్నాయని ఇకనైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

అమ్మవారి హుండీ లెక్కింపు



విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి జిల్లా చంద్రగిరిలో వేంచేసియున్న శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానము నందు గురువారం పరకామణి లెక్కింపు కార్యక్రమం దేవదాయ శాఖ, తనికి అధికారి పి. ఫణి రాజా సాయాన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పరకామణి నందు రూ.7,49,398 ఆదాయము వచ్చినట్లు ఆలయ అధికారి తెలిపారు. ఈ ఆదాయము 85 రోజులకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అధికారి మమత, పాలక మండలి సభ్యులు మొగిలి గోపాల్ రెడ్డి, భారతి, పాపమ్మ, మునిరత్నమ్మ, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, చంద్రగిరి పోలీస్ సిబ్బంది, సేవ కుటుంబం వారు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నేతల చేతుల్లోకి ఎస్సీ భూములు

22 ఏ కింద భూములను ఎలా రిజిస్టర్ చేస్తారని నిలదీత

వైసిపి మండలాధ్యక్షురాలు నక్కా రమాదేవి

విశాలాంధ్ర- మదనపల్లె : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల్లో టిడిపి నాయకులు చక్రం తిప్పి ఎస్సీ భూములను హస్తగతం చేసుకున్నారని, నిషేధం లో ఉన్న 22ఏ భూములను రిజిస్టర్ చేయించుకుని దర్జాగా తమ ఖాతాలో వేసుకున్నారని కురబలకోట మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు నక్కా రమాదేవి ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వైసిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కురబలకోట మండలం, ముదివేడు సమీపంలో కడప క్రాస్ నందు 389/1ఎ, 389/1బి నందు ఎస్సీలకు 6.33 ఎకరాల భూమి ఉందన్నారు. 1977 యాక్ట్ ప్రకారం ఎస్సీ భూములను ఇతరులు కొనడం, అనుభవించడం, విక్రయించేందుకు వీలులేదని చట్టం చెబుతోందన్నారు. అయితే ఎస్సీలకు చెందిన భూములు 22ఏ కింద ఉన్నప్పటికీ తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి పిఏ రాజేష్ పేరు మీద, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బంధవు సురేందర్ రెడ్డి పేరు మీద ఈ ఎస్సీ భూములు ఈ ఏడాది జూలై 25న రిజిస్టర్ చేయబడ్డాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపి ఎస్సీ ల భూములను అప్పనంగా కొట్టేసిన వారిపై చర్యలు తీసుకొని తిరిగి వారికి ఆ భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కురబలకోట ఎంపీపీ భూదేవి, ఎంపీటీసీ ఆనంద్ రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్డి కుమారి, ఉమాపతి, వసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ 27 న సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడికి ఏకగ్రీవ తీర్మానం

మాజీ శాసన మండలి సభ్యులు డాక్టర్ యం.గేయానంద్

విశాలాంధ్ర- మదనపల్లె : వైద్య సౌకర్యం పొందడం ప్రజల ప్రాథమిక హక్కు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని మాజీ శాసన మండలి సభ్యులు డాక్టర్ యం.గేయానంద్ తెలిపారు. పభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యం కొనసాగాలని కోరుతూ జనవిజ్ఞాన వేదిక, ప్రజారోగ్యవేదిక, భారత విద్యార్థి ఫెడరేషన్ సంయుక్త నిర్వహణలో మదనపల్లె పట్టణంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో గురువారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పోతబోలు రెడ్డెప్ప, సిఐటియు నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆఫ్రిద్, షామీర్, ఐద్వా నాయకులు భాగ్యమ్మ, రెడ్డి ప్రసన్న, అంగన్వాడీ యూనియన్ నాయకులు రాజేశ్వరి, మధురవాణి, ఆశా నాయకులు మల్లీశ్వరి, శంకరమ్మ తదితరులు పాల్గన్నారు.

అంబేడ్కర్ కలల పంట కాన్షీరామ్

విశాలాంధ్ర-మదనపల్లె: రాజ్యాంగం వాగ్దానం చేసిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం భారత పౌరులందరికీ అందుబాటు లోకి తెచ్చేందుకు, దేశంలో మెజారిటీ ప్రజలైన బహుజనులు పాలకులై, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న రాజ్యాంగ శిల్పి అంబేడ్కర్ ఆకాంక్ష నెరవేర్చిన, అంబేడ్కర్ కలల పంట దాదాసాహెబ్ కాన్షీరామ్ అని, ఆయన 19వ వర్ధంతి కార్యక్రమంలో, విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. కాన్షీరామ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక బాస్ కార్యాలయంలో సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో వీసీకే మరియు బాస్ నాయకులు నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, వై. గంగాధర్, సొన్నికంటి రెడ్డెప్ప, క్రాంతి, రవిశంకర్, విద్యార్థి నాయకులు పృథ్వీరాజ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా పిచ్చి మొక్కలు తొలగింపు

విశాలాంధ్ర -వీరబల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరబల్లి నందు గురువారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు దత్తత గ్రామమైన పెద్ద మాదిగ పల్లిలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు దత్తత గ్రామమైన పెద్ద మాదిగ పల్లిలో ఎలిమెంటరీ స్కూల్ పరిసరాలలో పరిశుభ్రతంపరిశుభ్రతలో భాగంగా పిచ్చి మొక్కలను తొలగించడం చెత్తాచెదారాన్ని ఎరివేయడం మొక్కలకు పాదులు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 50 మంది, ఎన్ఎస్ఎస్ పిఓ భాస్కర్ జి రఘురామయ్య పాల్గొన్నారు.

మిట్స్ లో హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్‌లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు ఐ సి స్టూడెంట్ చాప్టర్‌తో కలిసి ఐసి ఇంజిన్ డిస్మాంట్లింగ్ అండ్ అసెంబుల్‌పై ఒకరోజు హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఆ సంస్థ టెక్నికల్ ఆఫీసర్ ఏం. గంగాధర్ రిసోర్సు పర్సన్‌గా వ్యవహరించారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులు ఇంజిన్‌లను డిస్మాండిల్ చేయడం, అసెంబుల్ చేయడంలో హాండ్స్ ఆన్ అనుభవాన్ని పొందేందుకు వీలు కల్పించింది, యాంత్రిక వ్యవస్థలు,వాటి పనితీరుపై లోతైన అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ రిజ్వాన్‌పాల్గొన్నారు.

సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకుఅన్ని విలేజి హెల్త్ క్లినిక్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం పై గురువారం సమావేశాలు ర్యాలీలు, అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమలో ప్రైవేట్ ఆస్పత్రులు డాక్టర్లు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి,డాక్టర్ దివ్య తేజ మరియు డాక్టర్ పద్మావతి డాక్టర్ వెంకట సుమన్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్.శ్రీనివాసులు డాక్టర్ శరత్చంద్ర,డాక్టర్ సౌమ్య డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ ఆరోగ్య సిబ్బంది విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హెల్త్ ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు ఎస్ శ్రీరాములయ్య పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో సామాన్య ప్రజలపై తగ్గిన భారం

విశాలాంధ్ర-మదనపల్లె : జీఎస్టీ 2.0లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే నిత్యావసరాలు, గృహోపకరణాల వస్తువులపై జీఎస్టీ శాతాన్ని తగ్గించడంతో సామాన్యులపై భారం తగ్గిందని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హర్షం వ్యక్తం చేశారు.గురువారం పంచాయతీ పరిధిలోని స్థానిక సచివాలయంలో ఉప సర్పంచ్ నాగరాజ,సచివాలయం,పంచాయతీ సిబ్బందితో కలిసి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు.ఎవరైనా దుకాణదారులు పాత జిఎస్టికి వస్తువులు విక్రయిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చునన్నారు.కావున జీఎస్టీపై ప్రజల అవగాహన పెంచుకొని డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు.

పాఠశాలల్లో విద్యేతర కార్యక్రమాల బహిష్కరణ

విశాలాంధ్ర-రామసముద్రం : ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం నుంచి విద్యేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు రామసముద్రం మండల విద్యాశాఖ అధికారికి మండల ఫ్యాప్టో నాయకత్వం గురువారం మెమరాండం అందజేశారు.రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఈనెల 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ బహిష్కరణ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు మండల ఫ్యాప్టో నాయకులు ఆయూబ్ ఖాన్, రమాదేవి తెలిపారు.ఇటీవల కాలంలో పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న కర్మయోగి. విద్యా శక్తి , సాస, జీఎస్టీ పై ప్రచారం, మూల్యాంకన బుక్ లెట్స్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర,, రకరకాల యాప్స్ వంటి కార్యక్రమాల వల్ల పాఠశాలలో పిల్లలకు సరైన విద్య అందించలేక పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఇకమీదట విద్య తప్ప మరే ఇతర కార్యక్రమాలను పాఠశాలల్లో అమలు చేయమని చెప్పారు.ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు విద్య బోధించడం తప్ప ఇతర కార్యక్రమాలు అమలు చేయరాదని డిమాండ్ చేశారు. విజయవాడలో జరిగిన ధర్నా కార్యక్రమంలో అన్ని సంఘాలు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫ్యాప్టో నాయకులు నరసింహులు, కృష్ణమూర్తి, మహేష్ , వై నరసింహులు, పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్లలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ లక్ష్మి, ప్రైవేట్ వైద్యులు డాక్టర్ షెనోయ్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ రాజేశ్వరి, అలాగే సూపర్‌వైజర్ అధికారులు సరస్వతీ, రఘురామ్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే కార్యక్రమమని పేర్కొన్నారు.

పాఠశాల విద్యార్థులకు అతిధి భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం మానవతా డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి మనవడు పుట్టినరోజు సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాల టి సుండుపల్లిలో దాదాపు 120 మంది విద్యార్థులకు, మానవత కమిటీ సభ్యులకు చికెన్‌తో కూడిన చక్కని తిథి భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది రవి మనవడికి ఆ భగవంతుడు ఆయరారోగ్య ఐశ్వర్యాలు కలగజేయాలని ఆశీర్వదించారు.

నేషనల్ హైవే పనులను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలం పరిధిలో జరుగుతున్న నేషనల్ హైవే పనులను మల్లేపల్లి పరిధిలో జరుగుతున్న పనులను బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ పరిశీలించారు. బద్వేల్ డివిజన్ పరిధిలోనే నేషనల్ హైవే పనులతో జరుగుతున్న పనులను బ్రహ్మంగారిమఠం మండల పరిధిలో ఉన్న మల్లెపల్లె ముడమాల కేశపురం లింగాలదిన్నె పల్లె గ్రామాలలో భూములు కోల్పోయినరైతులకు న్యాయం జరగడంలేదని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామని నేషనల్ హైవే యాజమాన్యంతో మాట్లాడి ప్రతి రైతుకు న్యాయం చేస్తాం కానీ హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో, బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్, కార్తీక్ డిప్యూటీ తాహశీల్దార్, జాన్సన్, రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ సాంబశివారెడ్డి వీఆర్వో ఆనంద్ సర్వేలు రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : భూత భవిష్యత్ వర్తమాన కాల జ్ఞానాన్ని రచించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి ప్రతి నెల 9వ తేదీన మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికివచ్చే గర్భవతులకు బాలింతలకు వైద్య పరీక్షలకు వచ్చే వారి ఆకలి కడుపుతో వెళ్లకూడదని రాష్ట్రదేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు భోజన సదుపాయం అందజేస్తున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్యచారి తెలిపారు, ప్రభుత్వ వైద్యాధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు బ్రహ్మంగారి ఆలయం నుండి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం మంచి సంతోష తగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వల్ల టీచర్ల బోధనా సమయం వృధా అవుతోందని, విద్యార్థులకు బోధనా సమయం నష్టపోతున్నందున రాష్ట ఫ్యాప్టో పిలుపు మేరకు 10 వ తేది(నేటి) నుంచి బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని ప్రొద్దుటూరు మండల విధ్యాశాఖాధికారిణి బి.సావిత్రమ్మకు ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట నాయకుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హాజరు, విధ్యార్థుల హాజరు, పరీక్ష పత్రాల మూల్యాంకనం మినహా మరే ఇతర బోధనేతర కార్యక్రమాలను, విధ్యాశక్తి కార్యక్రమాన్ని, జియస్టీ లాంటి సీజనల్ సమావేశాలను నిర్వహించమని తెలియచేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో రాష్ట నాయకులు ఎ.శ్యామసుందర్ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసులు, ఫ్యాప్టో జిల్లా కో చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, ఫ్యాప్టో నాయకులు సుబ్రమణ్యం, సలీమ్, సుబ్బారెడ్డి, భాషా, జి.సి.యం.రెడ్డి, రమణ, జి.వి.వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, సుబ్బరామయ్య, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

VISHWA SAMUDRA
CHALLENGE IT. CHANGE IT.

NANDHA GOKULAM
Life School

ప్రభుత్వ-ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహోన్నత 'జీరో పావర్టీ - P4' కార్యక్రమానికి అనుగుణంగా



- పిల్లలను ఉపాధి పొందగలిగే, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడం
- రైతుల నూకలు (బ్రోకెన్ రైస్) కొనుగోలు చేసి, వారికి ఆర్థిక తోడ్పాటు ఇవ్వడం
- ఎద్దు మరియు రైతుల కోసం స్థిరమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడం

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి

అక్టోబర్ 10, 2025, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్‌లో

ప్రారంభంకానున్న సంస్థలు

నంద గోకులం లైఫ్ స్కూల్

- ఆర్థికంగా వెనుకబడిన, మేధస్సు (High IQ) కల బాలుర కోసం రెసిడెన్షియల్ పాఠశాల.
- నంద గోకులం ప్రాంగణంలోని 19 ఎకరాల్లో క్యాంపస్.
- ప్రపంచ స్థాయి మౌలిక వసతులు; సాంకేతిక సామర్థ్యంగల Wi-Fi క్యాంపస్.
- పూర్తిగా ఎయిర్-కండిషన్డ్ పాఠశాల; అర్థవంతంగా రూపొందించిన బోధనా స్థలాలు.
- గోవులు, ఎడ్ల మధ్య ప్రకృతి సహజ బాల్యం.
- సేంద్రీయ వ్యవసాయంలో పాల్గొనడం.

విద్యతో జీవితాల అభ్యున్నతి

విశ్వ సముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్

- 24 ఎకరాల్లో బయో-ఎథనాల్, కార్బన్ డయాక్సైడ్ (CO_2), డ్రైడ్ డిస్టిల్లర్స్ గ్రెయిన్స్ విత్ సాల్యూబుల్స్ (DDGS) ఉత్పత్తి.
- ఈ ప్రాంతంలో 15,000 టన్నులకుపైగా నూకలు (బ్రోకెన్ రైస్) కొనుగోలు (250 కి.మీ పరిధిలోని 300కు పైగా రైస్ మిల్లుల నుంచి).
- నూకలను (బ్రోకెన్ రైస్) ఫీడ్‌స్టాక్‌గా ఉపయోగించి రోజుకు 200 KLPD ఎథనాల్ ఉత్పత్తి చేసే సామర్థ్యం.
- భారత ప్రభుత్వ ఎథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్ (EBP) ద్వారా పెట్రోల్‌లో 20% మిశ్రమ లక్ష్యానికి మద్దతు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రైతు-హిత హరిత కార్యక్రమం

నంద గోకులం సేవ్ ద బుల్ కాజ్

- 280 ఎకరాల విస్తీర్ణంలో 400కు పైగా ఎద్దు, ఆవులు, దూడలకు ఆశ్రయం.
- అంతరించిపోతున్న దేశీయ ఎడ్ల జాతుల పునరుద్ధరణ.
- 'నంది పవర్' - ప్రత్యేకంగా రూపొందించిన ఎడ్ల ట్రెడ్మిల్; సుమారు 5 KW విద్యుత్ ఉత్పత్తి, తద్వారా రైతుకు ఎడ్ల పోషణకై సరిపడ ఆదాయం.
- డిజిటల్ బుల్ అడాప్షన్ - ఎవరైనా వర్చువల్‌గా ఎద్దును దత్తత తీసుకుని రైతులకు మద్దతు ఇవ్వగలరు.
- అడాప్షన్ లింక్: https://nandhagokulam.com/adopt

ఎడ్లను సంరక్షించి, దేశీయ జాతులను పునరుజ్జీవింపచేసే కార్యక్రమం

vishwasamudragroup.com • vishwasamudra.in • chintasasidharfoundation.com • nandhagokulam.com • nglifeschool.com • vsbio.in